క్లుప్తంగా

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు గ్రామ సచివాలయం-1 పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం 8.30 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రామారావు తెలిపారు. అలాగే కొండపి మండలంలోని వెన్నూరు విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద సోమవారం ఉదయం 8.30 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పెట్లూరు వైద్యాధికారి డాక్టర్ పి.అనూష తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

గుడ్లూరు: మండలంలోని సాలిపేట సచివాలయలంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజశేఖరరావు, వైద్యాధికారి మారుతీరావు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన డాక్టర్ల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. సాలిపేట సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

సచివాలయ భవనాల పరిశీలన



డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఏఈ శ్రీహరి

జరుగుమల్లి: మండలంలోని నందనవనం గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17.50 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ సెంటరును పంచాయతీరాజ్ ఏఈ కోటా శ్రీహరి ఆదివారం పరిశీలించారు. భవనాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని సచివాలయ కార్యదర్శి శ్రీనివాసులుకు సూచించారు. ఆ మేరకు అంచనాలు రూపొందించి విద్యుత్ ఏఈకి అందించాలని చెప్పారు.

కసుకుర్తి పద్మావతికి నివాళి



పద్మావతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వరికూటి, కుటుంబ సభ్యులు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు వ్యక్తిగత సహాయకుడు కసుకుర్తి నవీన్ మాతృమూర్తి పద్మావతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆమె దశదిన కర్మకు వరికూటి అశోక్‌బాబు, సతీమణి లక్ష్మి, కుమారులు హాజరై నివాళులర్పించారు. పద్మావతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా మహానివేదన, గోపూజ



మహానివేదనతో ప్రదక్షిణోత్సవంలో ఈఓ, కమిటీ సభ్యులు, భక్తులు

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన కార్యక్రమాలు అర్చకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోమందిరంలో గోవుకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాలనడుమ ఆలయం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఈఓ జి.రమణారెడ్డి, కమిటీ సభ్యులు మంచికంటి మధుసూదనరావు, షేక్.బజాజ్‌బుజ్జి కొమ్మినేని వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




పూర్వ విద్యార్థులు

పీసీపల్లి: ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని స్థానిక జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు అన్నారు. పాఠశాలలో 1991–92లో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు తమ పూర్వ జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకొని ముచ్చటించుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు జీవితంలో ఎంత ఉన్నత స్థితికి చేరుకున్నా చదివిన పాఠశాలను, పెరిగిన జన్మభూమిని మర్చిపోకూడదన్నారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు ఆర్‌వీ నారాయణ తదితరులు ఉన్నారు.

వైభవంగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు




బాలత్రిపుర సుందరిదేవి అలంకారంలో వాసవిమాత ఉత్సవమూర్తి



నందనమారెళ్ల దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఉలవపాడులో మహాలక్ష్మమ్మకు ప్రత్యేక అభిషేకం



పెదయిర్లపాడులో బాలత్రిపుర సుందరిదేవిగా అమ్మవారు



వల్లూరులో బాలత్రిపురసుందరీదేవిగా వల్లూరమ్మ తల్లి



కనిగిరి సాయిబాబా గుడిలో పూజలందుకుంటున్న అమ్మవారు



మర్రిపూడిలో స్వాములవారి ప్రతిమల ఊరేగింపు

పామూరు: దసరా శరన్నవరాత్రి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పట్టణంలో ఆర్యవైశ్య కులదేవత వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంతో పాటు మహాలక్ష్మమ్మ, సాయిబాబా, మదన వేణుగోపాలస్వామి, వరదరాజస్వామి ఆలయాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నరు. శరన్నవరాత్రి వేడుకల ప్రారంభం సందర్భంగా అర్చకులు రాయప్రోలు తులసీనాథ్, రాఘవ సుమంత్, ఇందుశర్మలు వేద మంత్రాల నడుమ మహాగణపతి హోమం నిర్వహించారు. వాసవీకన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయిబాబా ఆలయంలో సాయినాథునికి ప్రత్యేక అలంకరణచేశారు. శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని ఆలయాలను ప్రత్యేక విద్యుద్దీపాలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు, శేగు కృష్ణయ్య, దరిశి మస్తాన్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని భైరవకోనలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు కేవీ నరసయ్య, కె.సుధాకర్, పి.రామమూర్తి, జి.కె.సుధాకర్‌శర్మలు వేదమంత్రాలతో త్రిముఖ దుర్గాదేవి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామికి విశిష్టపూజలు, అభిషేకం చేశారు. అనంతరం చండీహోమం నిర్వహించారు. ఈసందర్భంగా దుర్గాదేవి మొదటిరోజు బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు అన్ని వసతులు కల్పించి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, గోవందమ్మ, అర్చకులు రమేష్, భక్తులు పాల్గొన్నారు.

పీసీపల్లి: దసర శరన్నవరాత్రి మహోత్సవాలు మండల పరిధిలోని పెదయిర్లపాడు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో వ్యవస్థాపకులు పలుకూరి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలత్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కనిగిరి రూరల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కనిగిరిలో భక్తిశ్రద్ధలతో ప్రారంభమైయ్యాయి. స్థానిక సాయిబాబా దేవస్థానంలో అమ్మవారు బాల త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాగణపతి, పూజా పుణ్యాహవచనము, నవ కలశ స్థాపన చండీ హోమాలు అత్యంత నియమ నిష్టలతో ఆలయ పూజారులు సాయినాథ శర్మ, ఆలూరి వినయ్‌కుమార్‌ల పర్యవేక్షణలో జరిగాయి. కేటీఆర్ స్కూల్ ఆవరణలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గణపతిపూజ, గోపూజ, పుణ్యాహవచనం, విశిష్ట పూజల్లో ఆలయ ధర్మకర్త, కేటీఆర్ విద్యా సంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అలాగే కనకదుర్గమ్మ కోవెలలో, వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిగాయి. నందనమారెళ్ల కొండపై ఉన్న బాల కోటేశ్వరస్వామి ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ పర్యవేక్షణలో పూజలు జరిగాయి.

ఉలవపాడు: స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం ఉదయం 9 గంటలకు అభిషేకంతో ఉత్సవాలు ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం అభిషేకం, 7 గంటలకు కుంకుమార్చన, 8 గంటలకు పల్లకీ సేవ నిర్వహించారు. ఆదివారం బాలా త్రిపురసుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉలవపాడులోని అంకమ్మతల్లి, జాలమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి, మహాలక్ష్మమ్మ, కనకదుర్గమ్మ ఆలయం, రాజరాజేశ్వరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాలత్రిపురసుందరిదేవిగా వల్లూరమ్మ తల్లి

టంగుటూరు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వల్లూరమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మొదటి రోజు ఆదివారం అమ్మవారిని బాలత్రిపురసుందరీ దేవిగా భక్తులకి దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జమ్ములపాలెంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర ఆలయం, టంగుటూరు పోలేరమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.

మర్రిపూడి: మండలంలోని కూచిపూడి, మర్రిపూడి, తంగెళ్ల తదితర గ్రామాలల్లో దసరా శరన్నవ రాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆదివారం లక్ష్మీనృసింహస్వామి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి మర్రిపూడి శివాలయం నుంచి ఊరేగింపుగా పృథులగిరి లక్ష్మీనృసింహస్వామి కొండకు ప్రత్యేక వాహనంలో తరలించారు. నవరాత్రుల సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు నారాయణం తిరుమలాచార్యులు ప్రత్యేక పూజలు చేసి అంకురార్పణ చేశారు. కూచిపూడి, తంగెళ్ల గ్రామాల్లో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామివారి ఆలయాల్లో ఆదివారం నుంచి దసరా పండుగ వరకు అమ్మవారికి శైవాగమ పద్ధతిలో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన, హారతి ఇస్తున్నట్లు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు.



పామూరులో కలశపూజ నిర్వహిస్తున్న అర్చకులు



భైరవకోనలో చండీహోమం



భైరవకోనలో విశిష్ట పూజల్లో పాల్గొన్న భక్తులు



వల్లూరమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం



జరుగుమల్లిలో చేతులు శుభ్రం చేయిస్తున్న అధికారులు



కనిగిరిలో హ్యాండ్ వాష్‌డేలో ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి



వెలిగండ్లలో పిల్లలతో చేతులు శుభ్రం చేయిస్తున్న ఎంపీడీఓ సుకుమార్

కనిగిరి రూరల్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో ఆదివారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా చేసుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవన్నారు. ఎంఈఓల సంఘజిల్లా కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓ యు నారాయణరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మన ఆరోగ్య మన చేతుల్లోనే ఉందని ఎంపీడీఓ టి సుకుమార్ అన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వెలిగండ్ల జెడ్పీహైస్కూల్‌లో పిల్లలతో కలసి చేతులు పరిశుభ్రంగా కడుకున్నారు. హ్యాండ్ వాష్ గురించి వివరించారు. సందర్భంగా ఎంపీడీఓ టి.సుకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. మల, మూత్ర విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. టిఫిన్, భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఇమ్మడిచెరవు, పి.రాళ్లపల్లి, కంకణంపాడు, కొట్టాలపల్లి, తదితర సచివాలయాల పరిధిలో హ్యాండ్ వాష్ నిర్వహించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు షేక్ షకీల, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

జరుగుమల్లి: చేతులు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవని ఎంపీడీఓ కె.జలజాక్షి పేర్కొన్నా. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రమేష్ మాట్లాడుతూ.. వైరస్, బ్యాక్టీరియాలు మన శరీరంలోకి ప్రవేశించడానికి ప్రధాన మార్గాలైన నోరు, ముక్కు, కళ్లను తాకే సందర్భంలో చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సచివాలయ సెక్రటరీ పి.రామ్మోహనరావు, డ్వాక్రా సంఘాల మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): చేతులు పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని వైద్య సిబ్బంది అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మండలంలోని అయ్యలూరివారిపల్లెలో చేతుల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల మేధోభివృద్ధికి గ్రంథాలయాలు దోహదం



కొండపి గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు



టంగుటూరు గ్రంథాలయంలో...

కొండపి(సింగరాయకొండ): విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను అభివృద్ధి చేసుకోవడానికి గ్రంథాలయాలు దోహదపడతాయని గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. కొండపి మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. లైబ్రేరియన్ మాట్లాడుతూ.. ఈనెల 24వ తేదీ దసరా సెలవులు ముగిసే వరకు కార్యక్రమం కొనసాగుతుందని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు.

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలతో కథలు చెప్పించడంతో పాటు ఆటపాటలు నిర్వహించారు. ఈ నెల 24న విద్యార్థులకు బహుమతులు అందిస్తామని చెప్పారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు

గుడ్లూరు: విద్యార్థులు పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథపాలకుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎర్రాప్రగఢ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. తొలి రోజు విద్యార్థులతో కథలు చెప్పించడం, రాయడం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.



గుడ్లూరులో కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం



కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న థెరిస్సా సేవా సమితి నాయకులు



పామూరులో కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ, ప్రజాసంఘాల నాయకులు

కనిగిరి రూరల్: దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఆదివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మదర్ థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్ఎం విజేత జూనియర్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా చేశారు. ఈ సందర్భంగా థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు ఎస్ ఎన్ రసూల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య మాట్లాడుతూ భారతరత్న, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు, విద్యార్థులకు ఆదర్శనీయమన్నారు. గొప్ప మానవతా వాది, భారత మాత ముద్దు బిడ్డ డాక్టర్ అబ్దుల్ కలాం అని కొనియాడారు. కార్యక్రమంలో విజేత విద్యాసంస్థల అధినేత పసుపులేటి అరుణోధర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు పీర్ల మస్తాన్ వలి, థెరిస్సా సేవాసమితి నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీ వైద్యులు పచ్చవ శేఖర్, డి.చెంచులు, గురవయ్య, కె. బాబురావు, ఎల్ఐసీ నారాయణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పామూరు: యువత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజే అబ్దుల్‌కలాం బాటలో నడవాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మైనార్టీ నాయకులు షేక్ సెంట్రింగ్ చాంద్‌బాషా, ప్రజాసంఘాల నాయకుడు షేక్.నాయబ్‌రసూల్ అన్నారు. స్థానిక స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కోఆప్షన్ సభ్యులు షేక్.నాయబ్‌రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, ఎంఏటీ నాయబ, తూరెడ్డి వెంకటేశ్వర్లు, జిలానీ పలువురు పాల్గొన్నారు.

నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి

సీఎస్‌పురం (పామూరు): మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంవద్ద నిర్మిస్తున్న వసతిగదుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చేడాలని వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్.బజాజ్‌బుజ్జి, గోనుచంద్రశేఖర్‌రెడ్డి ఈఓ జి.రమణారెడ్డికి సూచించారు. నారాయణస్వామి ఆలయంవద్ద నిర్మిస్తున్న వసతిగదుల నిర్మాణ పనులనను పరిశీలించారు. మహాశివరాత్రి నాటికి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. హుండీలో నగదు చోరీకి గురైన సదర్భంలో భద్రత మరింత కట్టుదిట్టంచేయాలని ఈఓకు సూచించారు.

బాలాత్రిపురసుందరీదేవిగా చెట్టుమహాలక్ష్మమ్మ



బాలాత్రిపురసుందరీదేవి అలంకరణలో చెట్టు మహాలక్ష్మమ్మ



బతుకమ్మను తీర్చిదిద్దుతున్న మహిళలు

సింగరాయకొండ: మండలంలోని అన్ని దేవాలయాల్లో ఆదివారం నుంచి దసరా నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో అమ్మవారిని బాలత్రిపురసుందరీదేవిగా ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతకమ్మను ఏర్పాటు చేసి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. జాలమ్మచెట్టు తల్లి దేవస్థానంలో అమ్మవారిని బాలాత్రిపురసుందరీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.